



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

--వారం 00 సెప్టెంబర్ 2025 పేజీలు 8





## బెంజిసర్కిల్ ఎగ్జిబిషన్‌ను నిర్వాహకుల బరితెగింపు

# టచ్ చేయండి చూద్దాం...

- ఇటీవలే బెంజిసర్కిల్ ఎగ్జిబిషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన వీఎంసీ కమిషనర్
- అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారంటూ గుర్తింపు
- ఫైర్, శానిటేషన్ అనుమతులు లేవు.. కనీసం బాత్రూమ్ లు కూడా లేవు
- నిర్వాహకులపై మండిపడిన మున్సిపల్ కమిషనర్
- నిర్వాహకులకు నోటీసులు ఇచ్చే ఆలోచనలో వీఎంసీ
- నిర్వాహకులకు అండగా రంగంలోకి దిగిన స్థానిక ఎమ్మెల్యే....
- ఫైర్ అధికారులపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు
- ఆవేమి మాకు పట్టవంటున్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు
- అధికారులెవరైన రాని మా పలుకుబడి మాకుందంటూ బీరాలు

వివరాలు 2లో



## రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు

# అక్టోబర్ 31 వరకు అవకాశం

- రాష్ట్రంలో 96 శాతం కుటుంబాల కార్డులకు ఈకేవైసీ పూర్తి చేశాం
- స్మార్ట్ రేషన్ కార్డులు రానివారికి డిసెంబర్ లో రిజిస్టర్ పోస్టు ద్వారా అందజేత
- వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ బ్యూరో, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా 29,796 రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డులదారులకు పారదర్శకంగా బియ్యం, తదితర 2

## ప్రజా సమస్యల పరిష్కారానికి

# కృషి చేయాలి



జడ్పీ ఛైర్ పర్సన్ ఉప్పాల హారిక

వివరాలు 7లో

## డయేరియా కేసులపై

# అప్రమత్తంగా ఉన్నాం




- బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం
- డయేరియా వల్ల ప్రాణ నష్టం జరగలేదు
- ప్రజలు వదంతులు నమ్మవద్దు
- ముందుజాగ్రత్తగా ట్యాంకర్ల ద్వారా ఆర్ఆర్‌పేటలో తాగునీటి సరఫరా
- ఆర్ఆర్ పేటలో ఇంటింటి మెడికల్ సర్వే నిర్వహించాం
- ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా, ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నాం
- రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : విజయవాడలోని న్యూ రాజరాజేశ్వరిపేటలో డయేరియా కేసులపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. బాధితులకు మెరుగైన వైద్యం 2లో..



స్థిరాస్తులను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారా..

# జర భద్రం

వివరాలు 7లో...

(మొదటిపేజీ తరువాయి)




# బెంజిసర్కిల్ ఎగ్జిబిషన్‌ను టచ్ చేయండి చూద్దాం...

## నిర్వాహకుల బరితెగింపు

- ఇటీవలే బెంజిసర్కిల్ ఎగ్జిబిషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన వీఎంసీ కమిషనర్
- అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారంటూ గుర్తింపు
- ఫైర్, శానిటేషన్ అనుమతులు లేవు.. కనీసం బాత్రూమ్ లు కూడా లేవు
- నిర్వాహకులపై మండిపడిన మున్సిపల్ కమిషనర్
- నిర్వాహకులకు నోటీసులు ఇచ్చే ఆలోచనలో వీఎంసీ
- నిర్వాహకులకు అండగా రంగంలోకి దిగిన స్థానిక ఎమ్మెల్యే....
- ఫైర్ అధికారులపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు
- ఆవేమి మాకు పట్టవంటున్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు
- అధికారులెవరైన రాని మా పలుకుబడి మాకుందంటూ బీరాలు

**బెంజిసర్కిల్ ఎగ్జిబిషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర షాక్ కు గురయ్యారట. ఎటువంటి అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్ నిర్వహించడంపై నిర్వాహకులపై మండిపడి నట్లు సమాచారం. ఆగస్టు 31తోనే గడువు ముగిసినా ఇప్పటివరకు ఎగ్జిబిషన్ నిర్వహించడంపై అనేక ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. దీంతో నిర్వాహకులు ఎమ్మెల్యే గుమ్మం తొక్కినట్లు ప్రచారం జరుగుతుంది.**

(విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్)

మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర బెంజిసర్కిల్ ఎగ్జిబిషన్ ఆకస్మిక తనిఖీలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. శానిటేషన్ పర్మిషన్ లో 4 వేలకు గాను 2 వేలే తీసుకోవడం అది కూడా ఆగస్టు 31 తోనే ముగిసినా ఇంకా కొనసాగించడంతో పాటు ఎగ్జిబిషన్ లో వాష్ రూంలు లేకపోవడంపై మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర నిర్వాహకులపై మండిపడ్డారట. తక్షణమే అనుమతులు తీసుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. వీఎంసీకి శానిటేషన్ నిమిత్తం అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కాని శానిటేషన్ అనుమతులు తీసుకోలేదని గుసగుసలు వినబడుతున్నాయి. దాంతో పాటు ఎగ్జిబిషన్‌కు సంబంధించి దూర ప్రాంతాల నుంచి చాలామంది వీక్షించేందు కు వస్తుంటారు. అందుకు తగ్గట్లుగా బాత్రూమ్స్ ఫెసిలిటీ నిర్వాహకులు కల్పించాలి కాని ఎగ్జిబిషన్ లో ఎటువంటి బాత్రూమ్స్ ఫెసిలిటీ కల్పించకపోయినా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దాంతో ఎగ్జిబిషన్ నిర్వహించాలంటే చాలా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఎటువంటి అనుమతులు తీసుకోకుండా నిర్వహిస్తుండడం అధికారులు కూడా చూసి చూడనట్లు వదిలేస్తుండడం వెనుక రాజకీయ ఒత్తిళ్ళు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా మున్సిపల్ కమిషనర్ ఎగ్జిబిషన్ ను తనిఖీ చేసిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే రంగంలోకి దిగినట్లు ప్రచారం జరుగుతోంది.

**ఫైర్ అధికారులపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు**

బెంజిసర్కిల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి ఎటువంటి ఫైర్ అనుమతులు లేవనట్లు తెలుస్తోంది. ఫైరింజన్ కూడా లోపలికి వెళ్ళలేని పరిస్థితి ఉన్న ఫైర్ అధికారులు ఈ ఎగ్జిబిషన్ వైపు కన్నెత్తి చూడకపోవడం కొసమెరుపు. ఇటీవల విద్యాధరపురంలో ఎగ్జిబిషన్ లో ఫైర్ అయిన విషయం అధికారులు మరిచినట్లు ఉన్నారు. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. తాజాగా పటమటలో ఆకస్మిక తనిఖీ పేరుతో అగ్నిప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం వీఎంసీ ఫైర్ అధికారులు నిర్వహించారు. కాని ఇదే మార్గంలో వెళుతూ రోజుకు వేల సంఖ్యలో ఎగ్జిబిషన్ వీక్షించేందుకు వస్తున్న ఫైర్ అధికారుల అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఇటు వైపే చూడకపోవడంతో అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. చూడాలి ఇప్పటికైనా ఎగ్జిబిషన్ పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారోనని...

# రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం




(మొదటిపేజీ తరువాయి)

సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో గురువారం పాత్రికేయుల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నూతన సాంకేతికతతో క్యూర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులను కొన్ని చోట్ల 85 శాతం, మరికొన్ని చోట్ల 95 శాతం షెడ్యూల్ లో పేర్కొన్న ఆయా జిల్లాల్లో రేషన్ షాపులు వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల్లో అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వృద్ధులకు ఇళ్లకు వెళ్లి ఇస్తున్నామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పంపిణీ చేస్తున్నామన్నారు. రెండు విడతలుగా ప్రజలకు ఈకెవైసీ ఆధారంగా ఈ కార్డులు అందిస్తున్నామన్నారు. దేశంలోనే 96.5 శాతం ఈకెవైసి చేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఈనెల 15 నుంచి అన్ని జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు. స్మార్ట్ కార్డుల్లో కొన్ని చోట్ల తప్పులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చాయని, అయితే ఈకెవైసీ, ఆధార్ ఆధారంగా మేము కార్డులను ముద్రించామని, పేర్ల మార్పు, చిరునామాల మార్పులు చేసుకోకపోవడం వల్లే ఈ తప్పులు జరిగినట్లు సమాచారం ఉందన్నారు. పోర్టబులిటీ ఉన్నందున సరుకులు ఏ రేషన్ షాపు నుంచైనా తీసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇప్పుడు కార్డులు ప్రజలకు అందిస్తున్నారన్నారు. రేషన్ కార్డులో మార్పులు చేయాల్సి వస్తే.. సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు. అక్టోబర్ 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. వచ్చే వారం నుంచి మన మిత్ర యాప్ లో కూడా కార్డులో మార్పులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ షాపులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనుకుంటే ఆయా షాపు వద్ద ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ను మీ ఫోన్ లో స్కాన్ చేసి, అక్కడ మీకు కలిగిన ఇబ్బందిని తెలియచేయవచ్చన్నారు. నవంబర్ 1 వ తేదీ నుంచి నామినల్ ఫీజు రూ. 35 చెల్లిస్తే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పోస్టల్ శాఖ ద్వారా రిజిస్టర్ పోస్టులోఇంటికి పంపిస్తున్నామన్నారు. అక్టోబర్ 31 వరకు మాత్రం ఉచితంగా నిర్దేశించిన ప్రాంతాల్లో ఈ స్మార్ట్ కార్డులు అందిస్తామన్నారు. మూడు నెలలు వరుసగా రేషన్ తీసుకోకుంటే రేషన్ కార్డు రద్దు అవుతుందని కాని ఆ తర్వాత సచివాలయాలకు వెళ్లి సరైన సమాచారం ఇస్తే... మళ్లీ రేషన్ కార్డు యాక్టివేట్ అవుతుందన్నారు. 890 కార్డులు రద్దుకు సంబంధించి మాకు దరఖాస్తులు వచ్చాయని, స్థానిక తహశీల్దారు దీనిపై పరిశీలన చేసిన తర్వాత అర్హత ఉంటే మళ్లీ కార్డులు పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో 4.42 కోట్ల మందికి ప్రతి నెలా రేషన్ ను సరఫరా చేస్తున్నామన్నారు. ఉచిత గ్యాస్ మూడో విడతలో ఉన్నామన్నారు. 97.59 లక్షల మందికి తొలి విడతలో దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. రైస్ కార్డు ఉన్న అందరినీ అనుసంధానం చేసి.. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో 5 కేజీల సిలిండర్ నుంచి 14.5 కేజీల సిలిండర్లను అందిస్తున్నామన్నారు. మొదటి, రెండో విడతకు మనకు కొత్తగా రెండు లక్షల గ్యాస్ కనెక్షన్ లు పెరిగాయన్నారు. స్మార్ట్ కార్డులో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే వారి వివరాలు వస్తాయన్నారు. వైట్ కార్డు ఉన్న అందరికీ ప్రభుత్వం అమలు చేసే పథకాలు స్మార్ట్ రేషన్ కార్డుకు కూడా వర్తిస్తాయన్నారు. సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేసిన విధంగా పనిచేస్తున్నామన్నారు.

# డయేరియా కేసులపై అప్రమత్తంగా ఉన్నాం




(మొదటిపేజీ తరువాయి)

అందిస్తున్నామని, డయేరియా కారణంగా ప్రాణ నష్టం జరగలేదని, వదంతులు నమ్మవద్దని రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గురువారం మంత్రి పొంగూరు నారాయణ న్యూ రాజ రాజేశ్వరిపేటలో పర్యటించి, డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ)లో మంత్రి నారాయణ.. జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, పురపాలక శాఖ సంచాలకులు పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. డయేరియా ప్రబలకుండా ఇప్పటికే తీసుకున్న చర్యలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజరాజేశ్వరిపేటలో ముందు జాగ్రత్తగా కుళాయి నీటి సరఫరా ఆపేసి ట్యాంకర్ల ద్వారా, వివిధ మార్గాల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందని.. కాచి వడపోసిన నీటిని తాగడం వంటి జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. ప్రత్యేక వైద్య శిబిరం, న్యూ జీజీహెచ్‌లో బాధితులకు వైద్యం అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ఒకసారి నీటి నమూనాలను పరీక్షించడం జరిగిందని.. లోపాలు కనిపించలేదని, మరిన్ని పరీక్షలు నిర్వహించడం ద్వారా సమస్యకు అసలు కారణాలను విశ్లేషించే పనిలో ఉన్నట్లు పేర్కొన్నారు.

**91549 70454తో కంట్రోల్ రూమ్: కలెక్టర్ జి.లక్ష్మీశ**

డయేరియా కేసుల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పరిస్థితి చక్కదిద్దేందుకు, సమన్వయానికి రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని.. డయేరియా మరణాలు సంభవించినట్లు వస్తున్న వార్తల్లో నిజంలేదని స్పష్టం చేశారు. ప్రత్యేక బృందాలతో తాగునీటి సరఫరా పైపులైన్ల వ్యవస్థలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. కేర్ అండ్ షేర్ స్కూల్లోని మెడికల్ క్యాంపు అత్యంత సమర్థవంతంగా సేవలందించేలా ఏర్పాటు చేశామన్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య చర్యలను కూడా విస్తృతం చేశామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

**డయేరియా కేసుల సమాచారం**

**(సెప్టెంబర్ 11 సాయంత్రం 5 గంటల నాటికి)**

- మొత్తం నమోదైన కేసులు: 102
- ప్రస్తుతం చికిత్స పొందుతున్నవారు: 48
- చికిత్స తీసుకొని డిశ్చార్జ్ అయినవారు: 54 మంది

**11 వార్డు సచివాలయాలకు ప్రత్యేక అధికారులు:** డయేరియా కేసుల నేపథ్యంలో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు 11 వార్డు సచివాలయాలకు సంబంధించి ఒక్కో సచివాలయానికి ఒక్కో ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ఆయా సచివాలయాల పరిధిలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య చర్యలు, అవసరమైన వారికి చికిత్స, గర్భిణీలు, వృద్ధులు, చిన్నారులపై ప్రత్యేక దృష్టి, సౌకర్యాల కల్పన వంటివాటిపై ప్రత్యేక అధికారులు దృష్టిసారిస్తారని, నిరంతరం పరిస్థితులను పర్యవేక్షిస్తారన్నారు. వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయానికి కూడా ఈ ప్రత్యేక అధికారులు కృషిచేస్తారని కలెక్టర్ తెలిపారు.

న్యూ రాజరాజేశ్వరిపేట పరిధిలోని వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారులతో కేర్ అండ్ షేర్ స్కూల్ నుంచి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా గురువారం రాత్రి సూచనలు చేస్తున్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశ. ప్రత్యేక అధికారులు డయేరియా ప్రభావిత ప్రాంతంలో అందుబాటులో ఉండి.. అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యల్లో కీలక భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఆయా వార్డు సచివాలయాల సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని సూచించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



# 22న మాదిగల కృతజ్ఞత సభను జయప్రదం చేయండి



## ఈనెల 22న మాదిగల కృతజ్ఞత సభను జయప్రదం చేయండి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** గాంధీ నగర్, సన్యాసిరాజు వీధిలో గల ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు, ఎంఆర్పీఎస్ అర్బన్ కన్వీనర్ మాతంగి సంజయ్ మాదిగ అధ్యక్షతన ముఖ్య అతిథిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ ఎన్టీఆర్ జిల్లా కోకన్వీనర్ కనకపూడి వెంకటరత్నం మాదిగ, మైలవరం నియోజకవర్గ కన్వీనర్ గద్దపాటి ప్రసాద్ మాదిగ లు పాల్గొని ఈనెల22న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే మాదిగల కృతజ్ఞత సభ ను జయప్రదం చేయాలని జిల్లా నుండి విరివిగా పాల్గొనాలని జయప్రదం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోకన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయడంలో భాగంగా ఇటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ జీవో ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తే అటు తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల చట్టం చేసి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం, దీనంతటికీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగమే కారణం తప్ప ఏ రాజకీయ శక్తి కాదని తెలియజేస్తున్నాం అదేవిధంగా గత జులై 7, 2025న రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు కృతజ్ఞత సభ పెట్టాం అదేవిధంగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగ జాతి ధన్యవాదాలు తెలియజేయడం ఎమ్మార్పీఎస్ బాధ్యతగా భావిస్తుంది ఈనెల 22న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరుగు సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ నుంచి వేలాదిగా పాల్గొనాలని ఉసిరిపాటి బ్రహ్మయ్య నాయకత్వంలో సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తున్న ఈ సమావేశంలో అర్బన్ ముఖ్యంఖ్య నాయకులు అన్వేష్( బాండ్ ) మాదిగ, బాలాజీ మాదిగ, నోవా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి: మరొకరికి తీవ్ర గాయాలు



**పామర్రు మేజర్ న్యూస్ :** మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి సేకరించి వివరాల ప్రకారం గురువారం మచిలీపట్నం– విజయవాడ జాతీయ రహదారిపై నిమ్మకూరు బెల్ కంపెనీ సమీపంలో ఈ ఘటన జరిగింది. ముందు వెళ్తున్న మోటార్ సైకిల్ ను చిన్నకారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరుగగా ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మొవ్వ మండలం నిడుమోలు గ్రామానికి చెందిన చిగురుపాటి రామదాసు, మల్లికార్జునరావు లు మోటారు సైకిల్ పై వెళుతుండగా ఏపీ 39 క్యూ ఎఫ్ 8010 నెంబర్ గల చిన్నకారు వెనుక నుండి వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో చిగురుపాటి రామ దాసు (68) అక్కడికక్కడే మృతి చెందాడు. మల్లికార్జున రావు కు తీవ్రగాయాలు కాగా అతడిని చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పామర్రు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంట్రాక్టర్ల ఖాతాల్లో 5 కోట్ల రూపాయల జమ



**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** 2014 నుండి 2019 మధ్యకాలంలో నరేగా నిధులతో జగ్గయ్యపేట నియోజకవర్గం వ్యాప్తంగా నిర్మించబడిన సిమెంట్ రహదారుల (సీసీ రోడ్లు) కోసం గుత్తేదారులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న బకాయిలు చివరికి తీర్చబడ్డాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో ఇటీవల సుమారు ?5 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ల ఖాతాల్లో జమ కావడం జరిగిందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా గుత్తేదారులు గురువారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్లూరి వెంకటేశ్వరరావు, పొందూరి శ్రీనివాసరావు, ఉమ్మనేని పుల్లారావు, వెల్ది అప్పారావు, కనపర్తి చిట్టిబాబు, మాదినేని శివ, కాటా రాములు, కొమ్మినేని వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులు పెంచుతున్న రోడ్డు పనుల ఆలస్యం

## గన్నవరంలో ప్రజా సంఘాల పాదయాత్ర



**గన్నవరం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొల్లనపల్లి నుండి గన్నవరం వరకు పాదయాత్ర నిర్వహించారు. గన్నవరం నుండి ఆగిరిపల్లి వెళ్లే రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నినాదాలతో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ గన్నవరం నుండి ఆగిరిపల్లి వెళ్లే రోడ్డు విస్తరణ పేరుతో ప్రారంభించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికి పనులు పూర్తి చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో రోడ్ పనులకు శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించినప్పటికి ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగిపోయాయన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పనులు ప్రారంభించి కొంత మేర బీటీ, గొల్లనపల్లి ఊళ్ళో సీసీ రోడ్డు నిర్మించడం జరిగింది. అయితే గొల్లనపల్లి ఊరు బయట నుండి తోటపల్లి వరకు రోడ్డు నిర్మాణం కోసం రోడ్డు మొత్తం త్రవ్వి కంకర పోసి ఆపివేయడం జరిగిందన్నారు. దీనితో ఆరోడ్డులో వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెద్ద వాహనాలు ఆరోడ్డులో వెళ్లే సమయంలో విపరీతమైన దుమ్ములేచి వెనుక వెళ్లే పాదచారులతో పాటు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురికావడం, అనారోగ్యాల బారినపడడం జరుగుతుందన్నారు. కూటమి నాయకులు జనవరి నాటికి రోడ్డుపై ఎక్కడా గుంతలు కనపడకుండా చూస్తామని ప్రకటనలు చేస్తే దానికి విరుద్ధంగా గన్నవరంలో మాత్రం ఈరోడ్డు పనులు ప్రభుత్వమే నిలిపివేయమందని కాంట్రాక్టర్ చెప్పడం శోచనీయమన్నారు. ఇప్పటి వరకు చేసిన పనులకే ప్రభుత్వం నుండి బిల్లులు రాలేదని, రావాల్సిన బకాయిలు చెల్లిస్తే వెంటనే పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని కాంట్రాక్టర్ చెబుతున్నాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యలో నిలిపివేసిన రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల కమిటీ నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, సింహాచారి, మిరప నాగేశ్వరావు, తాతబ్బాయి, ఉడత రామకృష్ణ గొల్లనపల్లి గ్రామస్తులు పల్లగాని సాంబయ్య, పల్లగాని కొండలు,వెంగల రంగారావు, వెంగల శివయ్య, వెంగల రాంబాబు, కట్టవరపు బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్మ్ ఫేర్ గ్లామర్ అండ్ స్టైల్ అవార్డ్స్‌తో బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ భాగస్వామ్యం



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఫిల్మ్ ఫేర్ గ్లామర్ అండ్ స్టైల్ అవార్డ్స్ 2025తో బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తమ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఇలా రెండు దిగ్గజపు శక్తులు ఒక చోట కలవడం ఫ్యాషన్, స్టైల్, ఎంటర్టైన్మెంట్‌లో అత్యంత ముఖ్యమైన వేదికను ఏర్పాటు చేస్తుంది. దశాబ్దాలుగా, బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ తో ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ లో బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ శక్తివంతమైన ముద్రను వేసింది. భారతదేశపు దీర్ఘకాలంగా ఫిల్మ్ ఫేర్ స్టైల్ అండ్ ఎంటర్టైన్మెంట్‌లో నిలిచింది. ద వన్ అండ్ వోన్లీ అనే నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబించే వ్యక్తులు విజేతలుగా నిలిచే వేదికను రూపొందించారు. స్టైల్, అందాల ప్రపంచంలో తన శక్తివంతమైన ఉనికిని పునరుద్ఘాటిస్తూ, బ్రాండ్ కొత్త దిగ్గజాలను రెండు ప్రత్యేకంగా రూపొందించిన అవార్డ్స్‌తో గుర్తించింది. ఫేస్ ఆఫ్ ఫ్యాషన్, లిమిట్ లెస్ టాలెంట్ ను ఇషాన్ ఖట్టర్ కు, మోస్ట్ డిజైరబుల్ ను తమన్నా భాటియాకు, బెస్ట్ యూత్ ఐకాన్ అనన్యాపాండేకు అందచేసింది. వీటన్నింటికీ బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ మద్దతినిస్తోందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఉష్మిందర్ సింగ్ పేర్కొన్నారు.


## జీ తెలుగు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ..

### సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, తప్పక చూడండి




**విజయవాడ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ముందుండే జీ తెలుగు మరో సర్ప్రైజ్‌తో వచ్చేస్తోంది. ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్‌ని ఇక నుంచి ఆదివారం కూడా అందించేందుకు సిద్ధమైంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ సెప్టెంబర్ 7 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయి. నిండు నూరేళ్ళ సావాసం, పడమటి సంధ్యారాగం, లక్ష్మీ నివాసం, మేఘసందేశం, జయం, చామంతి సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయి. నిండు నూరేళ్ళ సావాసం సాయంత్రం 6 గంటలకు, పడమటి సంధ్యారాగం 6:30 గంటలకు, లక్ష్మీ నివాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, జయం 8 గంటలకు, చామంతి 8:30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ఎంటర్టైన్మెంట్ ఈ వారం నుంచే ప్రారంభమవుతోంది. అశేష ప్రేక్షకాభిమానం పొందుతున్న ఈ ఆరు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ ప్రేక్షకులను అలరించనున్నాయి. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యథాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ ఆదివారం నుంచి వారం వారం నాన్‌స్టాప్ సీరియల్స్ ఆస్వాదించేందుకు మీరూ సిద్ధంకండి!

## గుడ్లవల్లేరు యుటిఎఫ్ అధ్యక్షులుగా డివిఎం రామకృష్ణ



**గుడ్లవల్లేరు సెప్టెంబరు 11 మేజర్ న్యూస్ :** యూటీఫ్ గుడ్లవల్లేరు మండల శాఖ నూతన అధ్యక్షులుగా డివియం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కే వెంకట్రావు గుడ్లవల్లేరు మండల కౌన్సిల్ సమావేశంలో ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షులు షౌకత్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి కనకారావు, గౌరవ అధ్యక్షులు లెనిన్ బాబు, ఎన్నికల అధికారిగా ఎన్ ప్రభాకర్ రావు, జిల్లా కార్యదర్శులు,, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### యూరియా సరఫరా నిమిత్తం

## రైతులు అనవసర ఆందోళన చెందవద్దు

**జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లాలో యూరియా సరఫరా నిరంతరాయంగా, ఎటువంటి అంతరాయం లేకుండా జరుగుతోంది. ఇప్పటివరకు 5,881 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశారు. గురువారం 2640 మెట్రిక్ టన్నులు జిల్లాకు వచ్చింది. యూరియా సరఫరా గురించి రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదు.వారి అవసరాలకు తగినట్టు టోకెన్ విధానం ద్వారా సరఫరా కొనసాగుతోంది. అర్హత ప్రకారం ప్రతి రైతుకూ సరైన పరిమాణంలో యూరియా అందించేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు, తెలియజేశారు. అనధికారంగా యూరియాను నిలువ చేసినా, అక్రమ రవాణాకి పాల్పడినా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో అవాస్తవ ప్రచారం చేసినా,వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలు ఇలాంటి సమాచారం వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి. అన్ని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో టోకెన్ సిస్టం అమలు చేయబడింది. నిఘా పెంచబడింది. రైతుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం శ్రమిస్తుంది. కాబట్టి,కృష్ణాజిల్లాలోని రైతులు ఎటువంటి అపోహలకు, ఆందోళనలకు గురికావలసిన అవసరం లేదు. అధికారిక మార్గాల ద్వారా సరఫరా సక్రమంగా జరుగుతుందని తెలిపారు.

### పబ్లిక్ అకౌంట్స్ కమిటీ టూర్ విజిట్‌కు హాజరైన ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం నుండి కోల్ కతాలో ప్రారంభం అయిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ టూర్ విజిట్ కు తోటి పార్లమెంట్ సభ్యులతో కలిసి హాజరైన, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కమిటీకి పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రైల్వే బోర్డు,కోల్ ఇండియా, ఏం ఎల్ సి ప్రతినిధులు స్వాగతం పలికారు.

### క్వాంటమ్ వ్యాలీ హాక్ తాన్ ఫైనల్స్‌కు కెయూ ఇంజనీరింగ్ విద్యార్థులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకతాన్ - 2025 పోటీల్లో కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఫైనల్‌కు ఎంపిక య్యారు. బుధవారం ధనేకుల ఇంజనీరింగ్ కాలేజ్, విజయవాడలో నిర్వహించిన సెమీ ఫైనల్ పోటీలలో విజయం సాధించారు. ఇందులో మొత్తం 60 జట్లు పాల్గొన్నాయి.ఈ పోటీ కృష్ణ, గుంటూరు ప్రకాశం జిల్లాల విద్యార్థుల మధ్య జరిగింది. ఇందులో కృష్ణా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం 4వ సంవత్సరం విద్యార్థులైన డి.సంజిత, సుధాకర్ బృందం 2వ బహుమతి లభించింది. వీరికి ఐదు వేల రూపాయల నగదు బహుమతి బహుకరించారు. కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ రాంజీ, కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్ విజయ్ కుమారి విద్యార్థులను అభినందించారు. డా. సల్మాబేగంసమన్వయకర్తగా వ్యవహరించారు.

### దోకిపర్రు పంచాయతీని సందర్శించిన గుడివాడ డీఎల్పీఓ



**గుడ్లవల్లేరు సెప్టెంబరు 11 మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలం, దోకిపర్రు గ్రామపంచాయితీనకు డివిజనల్ పంచాయితీ అధికారి, గుడివాడ సంపత్ కుమారి, డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గుడ్లవల్లేరు జిఇన్. అంజనా దేవి శానిటేషన్ లో భాగంగా దోకిపర్రు గ్రామ పంచాయతీ విజిట్ చేసి, ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంక్‌లో క్లోరినేషన్ ఎలా జరుగుతుందో పరిశీలించి, తదుపరి డ్రై వేస్ట్, వెట్ వేస్ట్ సేగ్రిగేషన్, ఎస్ డబ్ల్యు పిసి షెడ్ పరిశీలించి, స్వర్ణ పంచాయతీ లో హౌస్ టాక్స్ కలెక్షన్ ఎలా జరుగుతుందో గమనించి పంచాయితీ కార్యదర్శి బివి రమణకు తగు సూచనలు జారీ చేయడమైనది, గ్రామ పంచాయితీ రికార్డు తనిఖీ చేయడమైనది.

# మచిలీపట్నం రేపల్లె రైలు మార్గం ఉద్యమ సారధి కొక్కిలిగడ్డ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కోస్తా జాతీయ రహదారి, మచిలీపట్నం రేపల్లె రైలు మార్గం ఉద్యమ సారధి కొక్కిలిగడ్డ కోదండ రామయ్య సంతాప సభ గురువారం మచిలీపట్నం మల్కా పట్నంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు హాజరయ్యారు. కొక్కిలిగడ్డ కోదండ రామయ్య తన జీవితాన్ని మచిలీపట్నం అభివృద్ధి కోసం అంకితం చేశారని వక్తలు అన్నారు. కోస్తా జాతీయ రహదారి ఉద్యమంలో బందరు పోర్టు ఉద్యమంలో ముఖ్యంగా మచిలీపట్నం నుండి రేపల్లెకు రైలు మార్గం నిర్మించాలని సుదీర్ఘ పోరాటం చేసి ఢిల్లీ స్థాయి వరకు తీసుకువెళ్లిన కొక్కిలిగడ్డ కోదండ రామయ్య మరణం తీరని లోటు అన్నారు. కోస్తా జాతీయ రహదారి కోసం మచిలీపట్నం నుండి న్యాయవాదులు కుంభం చరిత కార్తీక్, మహమ్మద్ మస్తాన్ తో కలిసి సైకిల్ యాత్ర చేసి నరసాపురం వరకు అన్ని గ్రామాలలో చైతన్య సదస్సులు నిర్వహించిన ఘనత కోదండరామయ్యదని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రేపల్లె రైలు మార్గం కోసం ప్రాథమిక అనుమతులు ఇవ్వడం కొక్కిలిగడ్డకు నిజమైన నివాళి అని అన్నారు. నిస్వార్థంగా మచిలీపట్నం పరిసర ప్రాంత అభివృద్ధి కోసం తన జీవితంలో అనేక ఉద్యమాల్లో పాల్గొని ప్రజల మనసులలో సుస్థిర స్థానం సంపాదించిన కోదండరామయ్య మరణం మచిలీపట్నానికి లోటని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిసెట్టి బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కమ్మిల విజయ్ కుమార్ మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి నోబుల్ హై స్కూల్ విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు మద్దాల సువర్ణ రాజు మచిలీపట్నం అవినిగడ్డ భీమవరం నరసాపురం చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

### సినీ రంగంలో పుప్పాల సేవలు మరువలేనిది

**రాష్ట్ర టీడీపీ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నందమూరికి తారక రామారావుతో కలిసి నాలుగు సినిమాల్లో నటించి సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పాటు చేసుకున్న పుప్పాల వెంకటేశ్వరావు మరణం మచిలీపట్నానికి తీరని లోటని రాష్ట్ర టీడీపీ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య అన్నారు. కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు పుప్పాల ప్రసాద్ తండ్రి సినీ నటులు పుప్పాల వెంకటేశ్వరరావు సంతాప సభ గురువారం వల్లే గూడెంలో జరిగింది. ఈ సందర్భంగా బుల్లయ్య మాట్లాడుతూ తన 87 సంవత్సరాల జీవిత కాలంలో నీతి నిజాయితీతో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఎందరికో సహాయం అందించిన పుప్పాల మరణం తీరనిలోటని అన్నారు. మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని మాట్లాడుతూ నేటి తరానికి పుప్పాల వెంకటేశ్వర్లు జీవితం మార్గదర్శకం అని అన్నారు. పదిమందికి ఆదర్శప్రాయంగా తన జీవితాన్ని అందించారని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ పుప్పాల వెంకటేశ్వరరావు మచిలీపట్నం పోర్టు ఉద్యమంలో తన సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయిన సుశీలరావు, మాజీ రుస్తుంబాద స్కూల్ ప్రధానోపాధ్యాయులు పైడిపాటి రాందేవ్, జనసేన పార్టీ ఇన్చార్జి కొండా మేస్త్రి, పలు రాజకీయ పార్టీ నాయకులు న్యాయవాదులు పాల్గొన్నారు.



### రైతులకు అందుబాటులో యూరియా

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** రైతులు ఇబ్బందులు గురికాకుండా రైతులందరికీ యూరియా అందిస్తున్నామని చీమలపాడు పీఏసీఎస్ అధ్యక్షులు బెజవాడ శంకర్ పేర్కొన్నారు. మండలంలోని చీమలపాడు పీఏసీఎస్ వద్ద యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ చీమలపాడు పిఏసిఎస్ లో ఎరువులు పంపిణి జరుగుతుందని 20-20, డి ఏ పి ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతులకు ఎరువులను పంపిణి చేస్తున్నామన్నారు. ఈ వారంలో 40 టన్నులు యూరియా పంపిణీ జరిగిందని ఇంకా యూరియా రెండు రోజులు పంపిణీ చేస్తామని రైతులకు కావలిసిన అన్ని రకాల ఎరువులను సొసైటీ ద్వారా అందచేయటం జరుగుతుందన్నారు. దీనితో పాటు నానో యూరియా పై అవగాహనా కల్పించి రైతులకు అందచేయటం జరుగుతుందని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఎరువులు విత్తనాలు సొసైటీ ద్వారా అందిస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు బాసటగా నిలుస్తుంది అన్నారు. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలు వాళ్ళ మనుగడ కోసమే తప్ప దేనికి ఉపయోగపడదు అన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు.



### రైతులు పంట నమోదు చేయించుకోవాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతి రైతు తమ పంటలను నమోదు చేయించుకోవాలని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచ్ మాట్లాడుతూ ఈ క్రాఫ్ లో పంట నమోదు చేసుకున్న రైతుకు ప్రభుత్వ సహకారం, నష్ట పరిహారం లాంటివి అందిస్తుందని చెప్పారు. ఉద్యాన అధికారి ఎన్. రమేష్ మాట్లాడుతూ రైతులకు రైతు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటలు, కూరగాయలు, పసుపు, ఆయిల్ పామ్ పంటలకు సబ్సిడీ గురించి వివరించారు. సబ్సిడీపై రైతులకు అవసరమైన ఆధునిక వ్యవసాయ పరికరాలైన తైవాన్ స్ప్రేయర్స్, రోటోవటర్, పవర్ టిల్లర్, పవర్ వీడర్, ఇతర వ్యవసాయ యాంత్రీకారణ పరికరాలు 50% సబ్సిడీ తో అందిస్తున్నాము అని తెలియ పరిచినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వ రరావు పంచాయతీ ఈవో బి.అనిత, ఆయిల్ ఫామ్ మేనేజర్ హరికృష్ణ, సచివాలయ డిపార్ట్మెంట్ శ్రీజ, రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు...

### ఆటో డ్రైవర్లకు మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వాహన మిత్ర పథకం ద్వారా కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు మేలు చేస్తోందని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. గురువారం స్థానిక టీడీపీ మండల కార్యాలయంలో కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవం నిర్వహించారు. దసరా రోజు ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తామని చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు మాదివాడ రత్నారావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, టీడీపీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు లింగం బాబూరావు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు గుడివాక శివరావు, యలవర్తి చిన్నా, అన్నపరెడ్డి రామదాసు, మండలి శేషు, బడే సుబ్బారావు, గరికపాటి శ్రీను, మెగావత్ గోపి,మండలి వెంకటేశ్వరావు, చేన్ను రాంబాబు,తుంగల ఆంజనేయులు,ప్రభాకర్,గుడివాక పద్మయ్య,మండలి శేషు,సామర్ల శ్రీనివాసరావు,మొగల్ మురాద్ బేగ్ బషీర్ పాల్గొన్నారు.

# సమాజంలో దైవజనులు అప్రమత్తంగా ఉండాలి




## అపోస్టల్ సురేష్ బాబు

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో దైవ సేవకులు అప్రమత్తంగా ఉండాలని కేరళ రాష్ట్రానికి చెందిన అపోస్టల్ సురేష్ బాబు పేర్కొన్నారు. చల్లపల్లి లోని ఇమ్మానుయేలు ఐక్య కాపరుల సహవాసం పెరల్ జూబ్లీ (30 ఏళ్ల) వేడుకలు గురువారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సహవాసం అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర కమిటీ సభ్యులుగా ఉండటం దైవజనుల ఐక్యతను చాటుతుందన్నారు. వేడుకల్లో భాగంగా దైవజనులను ఆత్మీయంగా బలపర్చేందుకు మూడు రోజుల పాటు అపోస్టల్ జఫన్యా శాస్త్రి, కేరళకు చెందిన అపోస్టల్ సురేష్ బాబు బిషప్ దేవదాసులు బలమైన వర్తమానములు అందించి పాస్టర్లను బలపరిచారు. ప్రస్తుత సమాజంలో పాస్టర్లు అందరూ ఐక్యతగా ఉంటూ సమస్యల పై పోరాటం చేస్తూ సామజిక, సాంఘిక కార్యక్రమల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఇమ్మానుయేలు ఐక్య కాపరుల సహవాసం అధ్యక్ష, కార్యదర్శులుగా బిషప్ డాక్టర్ సుదర్శన్ మోజెస్ కనగాల, బిషప్ డాక్టర్ ఎమ్.మరియ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ సాల్మన్ రాజు పల్లికొండ, ట్రెజరర్ తాతా సత్యమూర్తి, జాయింట్ సెక్రటరీ ఏసురాజు గోల్కొండ, సలహాదారు పాస్టర్ రాంపురపు దానియేలు ఎజ్రా, అతిదులను మెమెంటో, పట్టు వస్త్రాలతో సహవాసం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహవాసం జాయింట్ సెక్రటరీ పాస్టర్ యేసుదాసు పల్లికొండ, ప్రతినిధులు గోల్కొండ డేవిడ్, ఈసి మెంబర్లు, దివిసీమ పరిసర ప్రాంతాల దైవజనులు పాల్గొన్నారు.

# కాచి చల్లార్చిన నీరునే తాగండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కొత్త రాజరాజేశ్వరి పేట లో పైప్ లైన్లు ద్వారా సరఫరా అవుతున్న నీళ్లను కేవలం వాడుటకు మాత్రమే ఉపయోగించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. ప్రజల ఆరోగ్య దృశ్య విజయవాడ నగరపాలక సంస్థ వారు సరఫరా చేసే నీరును కేవలం వాడుటకు మాత్రమే వినియోగించవలెనని, తాగునీరు కొరకు టాంకర్లు, బబుల్స్ ద్వారా నీరు సరఫరా చేస్తారని, తాగునీరును కాచి చల్లార్చిన తర్వాతే తాగవలెనని కమిషనర్ అన్నారు.





# అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి గురువారం ఉదయం గుణదల లో ఉన్న టి.జాన్ హై స్కూల్, బెంజ్ సర్కిల్, పడమట రోడ్ లో ఉన్న ఎస్.కె. ఫెయిర్స్ అండ్ ఫెస్టివల్స్ ఎగ్జిబిషన్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది.

ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.





## వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కాటేపల్లి రవి కుమార్

### శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** పట్టణంలో నియోజక వర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో గురువారం మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ఆదేశాల మేరకు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సిఫారసుతో రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శిగా నియమితులైన పోలంపల్లి గ్రామ మాజీ సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవికుమార్ ని జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ఈ పదవి నాపై నమ్మకంతో ఇచ్చిన జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు అని అన్నారు. ఈ పదవి కోసం కృషి చేసిన నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మంగోల్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లం కిరణ్, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, ప్రదీప్ తమ్మినేని, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని ఆర్ఓ ప్లాంట్ల దుకాణాలలో నీటి శుద్ధత లాబ్ రిపోర్టులు పరిశీలించండి

### ట్రేడ్ లైసెన్స్ లేకపోయినా... వాటర్ టెస్టింగ్ తాజా ల్యాబ్ రిపోర్ట్ లేకపోయినా వెంటనే మూసేయండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్. ఒ ప్లాంట్లన్నిటిలో నీటి శుద్ధత లాబ్ రిపోర్టులు పరిశీలించమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం శాఖాధిపతులతో, ప్రజారోగ్యం విభాగం సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ప్రజారోగ్య విభాగంలో అధికారులందరూ తమ తమ పరిధిలో గల ఆర్. ఒ ప్లాంట్ల ద్వారా త్రాగునీటి సరఫరా వ్యాపారం చేస్తున్న వారిని పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేకపోయినా, నీటి పరీక్షల ల్యాబ్ రిపోర్ట్ లేకపోయినా వెంటనే ఆర్. ఒ ప్లాంట్లను మూసేయాలని అన్నారు. ల్యాబ్ రిపోర్ట్ లో ఎటువంటి ప్రమాదం లేదు అని నిర్ధారించుకున్న తర్వాతే వారు త్రాగునీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రానికల్లా నగర పరిధిలో అటువంటివి ఎన్ని దుకాణాలు ఉన్నాయి, వాటి నివేదిక తమకు సమర్పించాలని ఆదేశించారు.

## దివిసీమ కు రక్షణ కవచం ఏర్పాటు చేసిన మండలి వెంకట్ కృష్ణారావు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** దివిసీమ రక్షణ కవచంగా కరకట్టలను నిర్మించిన స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు దివిసీమ వాసులకు చిరస్మరణీయులని దక్షిణ చిరువోలులంక గ్రామస్తులు అన్నారు. దివిసీమగాంధీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం కృష్ణారావు విగ్రహానికి దక్షిణ చిరువోలులంక గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు చేసిన సేవలను, అభివృద్ధి పనులను స్మరించుకున్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు దక్షిణ చిరువోలులంక నాయకులు బచ్చు రాఘవయ్య, బచ్చు మురళీకృష్ణ, పీ.వెంకటేశ్వరరావు, ఎస్వీ బసవయ్య, ఎం.నాగేశ్వరరావు, కే.లక్ష్మణరావు, కే.సత్యనారాయణ, ఎం.నారాయణరావు, పీ.సాయిబాబు, కే.శ్యాంప్రసాద్, గోపాలకృష్ణ, నాంచారయ్య, ధన సూర్యారావు, కృష్ణమూర్తి, రవి, సాయిబాబు, మురళీ, నాంచారయ్య, బాబూరావు, పూర్ణ, సిపాయి, తదితరులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. 30 మంది లబ్దిదారులకు రూ.20,62,587ల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ సహాయం కోసం పేదల దరఖాస్తులను సీఎం చంద్రబాబు వేగంగా స్పందిస్తూ సహాయం అందిస్తున్న ట్లు తెలిపారు. లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా లబ్దిని రూ.25 లక్షలకు పెంచటం ద్వారా వైద్యానికి ఇస్తున్న ప్రాధాన్యత తెలియచెప్పారన్నారు.

### ఉచిత కంటి వైద్య శిబిరం

**వత్సవాయి,సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి, సమాజమంతా ఆనందంగా జీవించాలి అనే విశాల హృదయంతో, ఉన్నత ఆశయంతో, విలువలతో కూడిన వైద్య సేవలు అందిస్తున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ వెనకాల గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో కళ్ళ ఆపరేషన్లు చేయించుకున్న వారికి కళ్ళ పరీక్షలు, మిగతా వారికి కూడా కళ్ళ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మొత్తం వైద్య సేవలు పొందిన వారు293 మంది మందికి కళ్ళ పరీక్షలు నిర్వహించగా వారిలో కంటిలోపము ఉండి కళ్ళజోడులు అవసరమైన వారు 163మందికి వీరందరికీ త్వరలో జయప్రద ఫౌండేషన్ వారి ద్వారా కళ్ళజోడులు అందజేయబడునని తెలిపారు. కంటి చూపు లోపము ఉండి ఆపరేషన్లు అవసరమైన వారు మొత్తం 82మందికి వారిలో శుక్లములు ఆపరేషన్ అవసరమైన వారు 72 మందికి పొరలు ఉన్నవారు 10 మందికి వీరందరికీ త్వరలో శంకర్ నేత్ర చికిత్సాలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్లు చేయబడునని తెలియజేశారు. షుగర్, రక్త పరీక్షలు 293మందికి చేయబడినవి వారిలో అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందజేయబడినవి. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల పార్టీ ప్రెసిడెంట్ వడ్లమూడి రాంబాబు, గ్రామ నాయకులు మాజీ సొసైటీ ప్రెసిడెంట్ పెద్ది రామారావు, కట్టా వేణు,మండల సమైక్య సాగర్ల కృష్ణవేణి, అన్నదేవర రామారావు,ఉప్పగల రాదా దబ్బాకుపల్లి పిఏసిఎస్ చైర్మన్ పెంటేల శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు వివో ఏలు ఫౌండేషన్ వాలంటీర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఏఐతో నేర నిరోధకతపై జాతీయ సదస్సు

**ఎస్పీఏ సంచాలకులు ప్రొఫెసర్ డా. రమేష్ శ్రీకొండ**

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో సమగ్ర భద్రతా విధానాల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ), అర్బన్ ప్లానింగ్ అండ్ డిజైన్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శుక్రవారం ఎన్విరాన్‌మెంటల్ డిజైన్, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా నేర నిరోధకతపై జాతీయ సదస్సు జరగనున్నట్లు ఎస్పీఏ సంచాలకులు ప్రొఫెసర్ డా. రమేష్ శ్రీకొండ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్పీఏ)లోని కృష్ణవేణి సభాగారంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సదస్సు జరుగుతుందన్నారు. ఆధునిక ఆర్కిటెక్చర్ డిజైన్లు, సామాజిక భాగస్వామ్యాన్ని వ్యూహాత్మకంగా ఉపయోగించడం ద్వారా నేరాలు తగ్గించడం, ప్రజల శ్రేయస్సును మెరుగుపరచడం ఈ సదస్సు లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సదస్సుకు 20 అంశాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ ముఖ్య అతిథిగా, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు, ఎస్పీఏ (ఢిల్లీ) డైరెక్టర్ ప్రొఫెసర్ డా. వీరేంద్ర కుమార్ పాల్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. పట్టణ భద్రతలో కీలకమైన ప్రణాళిక, పోలీసింగ్, సాంకేతిక నిపుణులను ఈ సదస్సు ద్వారా ఒకేవేదికపైకి తీసుకొచ్చేందుకు వీలవుతుందన్నారు. ప్రధానంగా ఈ సదస్సు స్మార్ట్ సర్వైలెన్స్, ఆర్కిటెక్చర్ జోక్యాలు, ఇంటెలిజెంట్ సైన్‌బోర్డులు, ఏఐ సమన్వయంపై దృష్టిసారిస్తుందని డా. రమేష్ శ్రీకొండ తెలిపారు.

# కాకర్ల హరి ప్రసాద్ సేవలు చిరస్మరణీయం



**విజయవాడ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** మదర్ థెరిస్సా స్కూల్స్ అధినేత కాకర్ల హరి ప్రసాద్ తన 75ఏళ్ల జీవన ప్రయాణం లో 55 ఏళ్ల పాటు ప్రజలకు ఏదో రూపం లో సేవలందించారని, ప్రజాస్వామ్య పరిరక్ష ణకై ఎన్నో పోరాటాలు చేశారని ప్రముఖ పర్యావరణ వేత్త అనుమోలు గాంధీ అ న్నారు. ఈ మేరకు గురువారం ఎ కన్వక్షన్ లో సంస్మరణ సభకు విద్యార్థి, సామాజిక, రాజకీయ మిత్రబృంద మం తా హాజరై ఘన నివాళులర్పించారు. ప్రత్యేకం రూపొందిం చిన బ్రోచర్‌ను అనుమోలు గాంధీ, మిత్ర బృందం విడుదల చేశారు. స్టూడెంట్స్ కూడా రాజకీయంగా చైతన్యవంతులు కావాలనే ఉద్దేశంతోనే 1973లోనే యునైటెడ్ ఇండిపెండెంట్స్ (యుఐ) ఆర్గనైజేషన్ నెలకొల్పి ఎంతోమంది విద్యార్థులకు హరిస్ఫూర్తిగా నిలిచారని అనుమోలు గాంధీ ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికివ్యాఖ్యతగా చింతలపూడి వెంగ ళరెడ్డి వ్యవహరించగా, దేవినేని కిషోర్, రవిశంకర్, గాళ్ల సుబ్రహ్మణ్యం, కోగంటి సత్యం, ఎన్.వి.వి ఎస్ ప్రసాద్, అబంటి సుబ్బారావు, చెరుకూరి కృష్ణ మోహన్ (నాని), సిరిపురపు ఫ్రాన్సిస్, గ్రీటన్, ఎన్.వి రావు, ఎం.శేషాంద్రి రావు, శ్రీ హరిరావు, భీమిశెట్టి గణేష్ బాబు, పోలాస్ వీరన్నబాబు, కె.ఎన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్‌తో మీ కలలను నిజం చేసుకోండి..




**విజయవాడ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** సప్నా ఆప్కా గోల్డ్ లోన్ హుమారా ఈ ప్రధాన విశ్వాసంతో, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లక్షలాది భారతీయుల విశ్వసనీయ ఆర్థిక భాగస్వామిగా తన స్థానాన్ని బలపరుస్తోంది. వ్యక్తుల ఆకాంక్షలను, న్యూ ఇండియా వృద్ధిని నడిపిస్తున్న ఎంఎస్ఎంఈల ఆశయాలను గుర్తించి, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సులభమైన ఆర్థిక పరిష్కారాలను అందించడం ద్వారా ఈ వేగాన్ని పెంపొందించడంలో కట్టుబడి ఉంది.ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ సరళమైన, పారదర్శకమైన ప్రక్రియ ద్వారా వేగవంతమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. కస్టమర్లు కనీస పత్రాలతో అదే రోజున నిధులను పొందవచ్చు. రుణం ఆకర్షణీయమైన, పోటీ వడ్డీ రేట్లను, అలాగే వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఉండే సౌకర్యవంతమైన తిరిగి చెల్లింపు ఎంపికలను అందిస్తుంది.విద్య బంగారాన్ని భద్రతగా ఉపయోగించుకోవడం ద్వారా, కస్టమర్లు విద్య, ఆరోగ్య అవసరాలు, చిన్న వ్యాపారాల విస్తరణ, ఎంఎస్ఎంఈలకు మద్దతు వంటి వ్యక్తిగత, వృత్తిపరమైన లేదా వ్యాపార అవసరాలను సులభంగా తీర్చుకోవచ్చు. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ బిజినెస్ హెడ్ మనీష్ మయాంక్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ తన ప్రధాన తత్వశాస్త్రం "సీధీ బాత్" (నిజాయితీ లావాదేవీలు) ద్వారా ప్రతి లావాదేవీలో పూర్తి పారదర్శకతను పాటిస్తుందని, కస్టమర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రక్రియలు రూపొందించబడ్డా యని ప్రాముఖ్యతనిచ్చారు. భారతదేశవ్యాప్తంగా 1,500 నగరాలలో 2,800కుపైగా శాఖలతో, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కస్టమర్లకు చేరువ అవుతుంది. కంపెనీ 80 లక్షలకుపైగా కస్టమర్ల విశ్వాసాన్ని పొందింది, ఇది తన పారదర్శక పద్ధతులకు, కస్టమర్–ముందు దృష్టికి నిదర్శనం.తన విస్తృత శాఖా నెట్వర్క్తో పాటు, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ బలమైన డిజిటల్ ఉనికిని ఏర్పాటు చేసుకుంది, దీని ద్వారా కస్టమర్లు www.iifl.com ద్వారా గోల్డ్ లోన్లను సులభంగా పరిశీలించవచ్చు, దరఖాస్తు చేసుకోవచ్చు, నిర్వహించవచ్చు.భారతదేశాన్ని బలపరిచే పనిలో ఎంఎస్ఎంఈల కీలక పాత్రను ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ అర్థం చేసుకుంది. వేగవంతమైన ప్రాప్యత, పారదర్శక నిబంధనలు,, సౌకర్యవంతమైన తిరిగి చెల్లింపు పరిష్కారాలతో గోల్డ్ లోన్లు అందించడం ద్వారా, కంపెనీ చిన్న వ్యాపారాలు, పారిశ్రామికవేత్తలు వేగంగా ఎదగడానికి, దేశ పురోగతికి గణనీయంగా తోడ్పడటానికి శక్తినిస్తుంది.

## జాతీయ పోషకాహార వారోత్సవాన్ని విజయవంతంగా జరిపిన అపోలో డయాలిసిస్ క్లినిక్స్




**విజయవాడ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌లో భాగమైన, దేశంలో అగ్రగామి ఆధునిక మూత్రపిండ సంరక్షణ సేవలందించే సంస్థ అపోలో డయాలిసిస్ క్లినిక్స్, సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జరుపుకున్న జాతీయ పోషకాహార వారోత్సవం 2025ను విజయవంతంగా ముగించింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం పోషకాహారం, మూత్రపిండ ఆరోగ్యం మధ్య ఉన్న కీలక సంబంధంపై దృష్టి సారించింది. ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం నిర్వహించే జాతీయ పోషకాహార వారం (సెప్టెంబర్ 1–7) బ్యాలెన్స్ డైట్, ఆరోగ్యకరమైన జీవనశైలి, నిరోధక వైద్యం ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష్యంగా ఉంది. ఈ ఏడాది థీమ్ "ఈట్ రైట్ ఫర్ ఏ బెటర్ లైఫ్" (ఉత్తమ జీవనానికి సరైన ఆహారం)గా నిర్ణయించింది. ఈ లక్ష్యానికి అనుగుణంగా అపోలో డయాలిసిస్ క్లినిక్స్ రోగు లు, సంరక్షకులు, ప్రజల కోసం విద్యా వీడియోలు, వెబినార్లు, అవగాహన కార్యక్రమాలు, డిజిటల్ క్యాంపెయిన్లు నిర్వహించింది. ఈ కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా 5 లక్షల మందికి పైగా ప్రజలకు అవగాహనా కల్పిం చారు. ఆంధ్రప్రదేశ్‌లో పిఎం– జెఏవై, పిఎంఎన్ డిపి పథకాలతో రాష్ట్ర ప్రభు త్వ భాగస్వామ్యంతో డయాలిసిస్ కేంద్రాలు విజయవంతంగా నడిపిస్తోంది.

**ఆంధ్రప్రదేశ్‌లో ప్రభావం :** ప్రస్తుతం అపోలో డయాలిసిస్ క్లినిక్స్ రాష్ట్ర వ్యాప్తంగా 10,00,000+ డయాలిసిస్ సెషన్లు పూర్తి చేసింది. చికిత్సతో పాటు పోషకాహారంపై అవగాహన చేర్చడం ద్వారా మెరుగైన ఆరోగ్య ఫలితాలు, కుటుంబాలకు సరైన జీవనశైలి నిర్ణయాలు చేయగల సామర్థ్యాన్ని కల్పిస్తోంది.

**ముఖ్య అధికారుల సూచనలు:** ఎం. సుధాకర రావు, సిఓఓ–అపోలో డయాలిసిస్ క్లినిక్స్ మాట్లాడుతూ ప్రతిరోజూ మేము గమనిస్తున్నాం – సరైన పోషకాహారం రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జాతీయ పోషకాహార వారోత్సవంలో మా కార్యక్రమాలు 'ఆహారమే ఔషధం' అని నిరూపించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సహకారం, ప్రజలు చూపిన స్పందనతో ఈ అవగాహన మరింత బలపడింది. పిఎం– జెఏవై, పిఎంఎన్ డిపి పథకాల సహకారంతో మేము రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం. డయాలిసిస్ చికిత్సతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించడం మా బాధ్యత. చిన్న ఆహారపు మార్పులు కూడా పెద్ద ఆరోగ్య ఫలితాలు ఇస్తాయని మేము విశ్వసిస్తున్నాం." ఈ సందర్భంగా డాక్టర్ ఎం. తేజస్విని (ఎండి, డిఎం నెఫ్రాలజీ, పిడిఎఫ్ఆర్టి) మాట్లాడుతూ "డయాలిసిస్ రోగుల సంరక్షణలో పోషకాహారం కీలకం. అధిక పొటాషియం, ఫాస్ఫరస్ ఉన్న ఆహారం తగ్గించడం, ఉప్పు నియంత్రించడం, సరైన ప్రొటీన్ స్థాయిలు కొనసాగించడం వంటి అలవాట్లు సమస్యలను తగ్గిస్తాయి. పోషకాహారం అనేది అదనంగా ఉండే అంశం కాదు ఇట్ ఈజ్ పార్ట్ ఆఫ్ ది ట్రీట్మెంట్ ఇట్ సెల్ఫ్." కన్సల్టేషన్లు లేదా డయాలిసిస్ అపాయింట్‌మెంట్స్ కోసం – 1860 419 1899.

### స్లీప్‌వెల్ దోమల వికర్షక ధూప కర్రలలో..

# చట్టవిరుద్ధమైన రసాయనం ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి




**విజయవాడ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** భారతదేశంలో ఇళ్లలో వినియోగించే పురుగుమందుల యొక్క సురక్షిత వినియోగాన్ని ప్రోత్సహించే లాభాపేక్షలేని పరిశ్రమ సంఘం హోమ్ ఇన్సెక్ట్ కంట్రోల్ అసోసియేషన్ (హికా), అనుమతి లేని రసాయనాలను కలిగి ఉన్న అక్రమ దోమల వికర్షక ధూపం కర్రల (మస్కిటో రెపెల్లంట్ ఇన్సెన్స్ స్టిక్స్ ) ముప్పు పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ప్రజలను హెచ్చరించింది. విజయనగరం, విశాఖపట్నం, విజయవాడ నుండి సేకరించిన స్లీప్‌వెల్ దోమల వికర్షక ధూపం కర్రల నమూనాలలో "మెపర్‌ఫ్లుత్రిన్" ఉందని హికా నిర్వహించిన ప్రయోగశాల పరీక్షలు వెల్లడించాయి, ఇది దోమల వికర్షకాలలో ఉపయోగించడానికి అధికారులచే ఆమోదించబడని చట్టవిరుద్ధమైన రసాయనం. 'స్లీప్‌వెల్' దోమల వికర్షక ధూపం కర్రలను ఆషికా ఇన్సెన్స్ ఇంక్ తయారు చేస్తుంది. వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కింద ఉన్న సెంట్రల్ ఇన్సెక్టిసైడ్స్ బోర్డు & రిజిస్ట్రేషన్ కమిటీ (సిఐబిఆర్సి), భారతదేశంలో దోమల వికర్షకాలలో ఉపయోగించడానికి అనువైన రసాయనాలను ఆమోదించే అధికారం కలిగి ఉంది. దోమల వికర్షక మందులలో ఉపయోగించడానికి ఉద్దేశించిన ఏదైనా రసాయనాన్ని దేశంలో తయారు చేయడానికి, దిగుమతి చేసుకోవడానికి లేదా విక్రయించడానికి ముందు ఖచ్చితంగా సిఐబిఆర్సి వద్ద నమోదు చేసుకోవాలి. ఇంకా, ప్రభుత్వం ఆమోదించిన ఏదైనా దోమల వికర్షకం సాధారణంగా సిఐబిఆర్సి ఆమోదం పొందే ముందు కఠినమైన పరీక్షా ప్రక్రియకు లోనవుతుంది. ప్రభుత్వ సిఐబిఆర్సి ఆమోదించిన దోమల వికర్షకాలు ప్యాకేజింగ్‌పై పేర్కొన్న రిజిస్ట్రేషన్ నంబర్ (సిఐఆర్ అంటే సెంట్రల్ ఇన్‌సెక్టిసైడ్ రిజిస్ట్రేషన్ నంబర్‌తో ప్రారంభమవుతాయి) కలిగి ఉంటాయి, ఇది ఉత్పత్తి యొక్క ప్రామాణికత, భద్రతకు హామీ ఇస్తుంది. మెపర్‌ఫ్లుత్రిన్‌ను సిఐబిఆర్సి ఆమోదించలేదు కాబట్టి, దోమల వికర్షక ధూపం కర్రలలో దీనిని ఉపయోగించడం చట్టవిరుద్ధమైన చర్యగానే పరిగణించబడుతుంది. ఈ రసాయనం కలిగి వున్న ధూపపు కర్ర ను ఇంటి లోపల ఉపయోగించినప్పుడు, ఈ అక్రమ దోమల వికర్షక ధూపం కర్రల నుండి వచ్చే పొగలు, వినియోగదారుల ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఎందుకంటే, దీని భద్రత, విషపూరిత తీరును సిఐబిఆర్సి గుర్తించ లేదు లేదా ఆమోదించలేదు. హోం ఇన్‌సెక్ట్ కంట్రోల్ అసోసియేషన్ (హికా) గౌరవ కార్యదర్శి జయంత్ దేశ్‌పాండే ఈ పరిశోధనలపై మాట్లాడుతూ, "మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల ముప్పు నిరంతరం పెరుగుతున్నందున, నివారణ చాలా కీలకం. అయితే, భారతదేశం అంతటా ఇళ్లలోకి అక్రమ దోమల వికర్షక ధూపం కర్రల వాడకం విపరీతంగా పెరుగుతుండటం ఒక ముఖ్యమైన ఆందోళనగా పరిణమిస్తుంది. ఈ అక్రమ దోమల వికర్షక ధూపం కర్రలు స్లీప్‌వెల్ వంటి సందేహాస్పద పేర్లతో అమ్ముడవుతున్నాయి, సిఐబిఆర్సి ఆమోదించని మెపర్‌ఫ్లుత్రిన్ వంటి అక్రమ రసాయనాలను కలిగి ఉన్నాయి.

ఒక పరిశ్రమ సంఘంగా, దోమల వికర్షకాలను తయారు చేసే అన్ని కంపెనీలు, బ్రాండ్‌లు వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యతనిచ్చేలా చూసుకోవడం హికా లక్ష్యం. ఇటువంటి అక్రమ దోమల వికర్షక ధూపం కర్రలను ఉపయోగించడం మానేసి, ప్యాకేజింగ్‌పై ముద్రించిన రిజిస్ట్రేషన్ నంబర్ (సిఐఆర్తో ప్రారంభమయ్యే)తో ప్రభుత్వం ఆమోదించిన దోమల వికర్షకాలను మాత్రమే ఉపయోగించాలని హికా ప్రజలను గట్టిగా కోరుతోంది" అని అన్నారు. ఆయనే మాట్లాడుతూ "నకిలీ దోమల వికర్షక ధూపం కర్రలకు అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అవతరించాయి. ఈ తరహా అక్రమ దోమల వికర్షక ధూపం కర్రలు చట్టపరమైన, ఆర్థిక ప్రక్రియలకు దొరకకుండా కార్యకలాపాలను నిర్వహించటం కూడా చేస్తాయి. దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోవడానికి, ప్రజలు ప్యాకేజింగ్‌పై ముద్రించిన రిజిస్ట్రేషన్ నంబర్ (సిఐఆర్ తో ప్రారంభమయ్యే) ఉన్న, ప్రభుత్వం ఆమోదించిన దోమల వికర్షకాలను మాత్రమే ఉపయోగించాలి" అని ఆయన అన్నారు.

## స్థిరాస్తులను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారా.. జర భద్రం..

**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రాంతంలో ఇండ్లు,ఇండ్ల స్థలాలు,పొలాలు గాని కొనుగోలు చేస్తున్నారా!అయితే తస్మాత్ జాగ్రత్త పాటించండి.లేకపోతే మీ జేబులో సొమ్ము కాస్తా కాజేయాటానికి కొంతమంది వ్యక్తులు మాయా మాంత్రికులున్నారని మీకు తెలుసా?మీ సొమ్ము భద్రత కోసం ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే సుమా.అయితే ఏంటి అంటే? జగ్గయ్యపేట నియోజకవర్గంలో గల ఎవరైన ఏదైన స్థలాలు కొనుగోలు చేయాలనుకుంటే దాని స్వభావాన్ని రెవెన్యూ రికార్డులలో కొనే సమయానికి గల వాస్తవాలను గమనించుకోవాలి.కొనుగోలు చేసే స్థలానికి సంబంధించిన వరకు ఖచ్చితంగా ఈసి ని, దానికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు తీసుకొని పరిశీలించుకోవాలి.

కొనే స్థలం హద్దులను,దానికి సంబంధించిన అధికారిక మ్యాప్‌లను తనిఖీలు చేసుకోవాలి.కొత్తగా ఏర్పాటు చేసిన వెంచర్లలలో ఇండ్ల ప్లాట్లు కొనుగోలు చేయాలంటే ప్రభుత్వం నుండి ల్యాండ్ కన్వర్షన్ ని,లే అవుట్ అప్రూవల్ పొందిన అనుమతులు గల స్థలాలనే కొనుగోలు చేసుకోవాలి.ఏదైన అమ్మాలనుకున్న వెంచర్ దారుడు, ఏజెంట్ గాని ప్రభుత్వం లైసెన్స్ కలిగి ఉన్నాడా లేరా తప్పనిసరిగా చూసుకోవాలి. రిజిస్ట్రేషన్‌కి సంబంధించిన దస్తావేజు దారుడు కూడా లైసెన్స్ ను పొంది ఉన్నారా లేరా చూసుకోవాలి.వీరి ద్వారా ఎవ్వరైన స్థిరాస్తులను కొనుకోవాలంటే వారి యొక్క లైసెన్స్ పొందిన నెంబర్లను రిజిస్ట్రేషన్ చూపించే విధంగా చూసుకోవాలి.రిజిస్ట్రేషన్ చేసే వారు వారి స్వంత స్థలం అయితే ఆ వ్యక్తికి సంబంధించిన కుటుంబ సభ్యుల వివరాలు తప్పనిసరని మీకు తెలుసా.ఇదేకాకుండా ఆస్థి తాలూకా వ్యక్తి మరణించి ఉన్న యెడల వారి కుటుంబం తాలూకా రెవెన్యూ వారి అనుమతులు పొందిన ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ తప్పనిసరని తెలుసా. ప్రభుత్వ గ్రామ కంఠాలు, ప్రభుత్వ స్థలాలకు సంబంధించి ఖచ్చితంగా ఆయా మండల తహశీల్దార్ నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తప్పని సరి అని తెలుసుకోవాలి కొనుగోలు చేసే భూమి 22 ఏ లో లేనిదిగా తప్పనిసరిగా చూసుకోవాలి. స్థిరాస్తుల కొనుగోలు వాటి రిజిస్ట్రేషన్ చేయించుకునేటప్పుడు వీటిని గమనించకపోతే మీరు మోసపోయినట్లే అని భావించవచ్చు.సైబర్ నేరగాళ్లు మాదిరిగా మాయా మాంత్రికులు మీ జేబులో డబ్బులు కాజేయటానికి కాచుకొని కూర్చుంటారని తస్మాత్ జాగ్రత్త.ఇది ఎవ్వరిని కించపరచటం కోసం కాదని,ఈ మెసేజ్ ప్రతి ఒక్కరి అవగాహన కోసం మాత్రమేనని గమనించగలరు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జడ్పీ చైర్పర్సన్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల జాయింట్ కలెక్టర్లు గీతాంజలి శర్మ, ఎస్ ఇలాక్కియా, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, ఎంపీపీలు, జడ్పిటిసిలతో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లా అధికారులు పాల్గొన్నారు. తొలుత స్థానిక జడ్పీ సమావేశపు మందిరంలో స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో జరిగే వివిధ అభివృద్ధి పనుల్లో పార్టీలకతీతంగా సభ్యులందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. సమావేశంలో మొదటిగా వ్యవసాయ శాఖపై జరిగిన సమీక్షలో పలువురు సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాలలో సకాలంలో యూరియా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతులు సాగు చేసిన విస్తీర్ణం ఆధారంగా యూరియా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. యూరియాను సొసైటీలకు సరఫరా చేయడం ద్వారా దానికి సంబంధించిన చైర్మన్లు వారికి కావలసినవారికి అధిక మొత్తంలో ఇచ్చేస్తున్నారని, దీంతో ఇతర రైతులు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారని, రైతు సేవ కేంద్రాల ద్వారా పంపిణీ చేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ గ్రామాలకు సమీపంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు లేనిచోట్ల ఆ గ్రామంలోని రైతు సేవా కేంద్రాలలో యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. యూరియా సరఫరాపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని, ప్రతి ఎకరాకు సరిపడ అందిస్తామని అన్నారు. యూరియాను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, యూరియా సమస్య కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రంలోనూ ఉందని తెలుపుతూ జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంటల్లోని వివిధ దశలకు అవసరమైన యూరియాను ప్రణాళిక బద్ధంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. జూన్ 20వ తేదీకి ముందే కాలువలకు సాగునీరు విడుదల చేయటంతో సాగు ముందుగానే చేపట్టడం జరిగిందని,




అదేవిధంగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురవడం, దాని వల్ల పొలాలు ముంపుకు గురవటంతో రెండవసారి నాట్లు వేయడం, బెంగాల్ విధానంలో నాట్లుకు యూరియా వినియోగించడం తదితర కారణాలతో యూరియా వినియోగం పెరిగేందుకు అవకాశం ఉందని చెబుతూ భవిష్యత్తులో యూరియా దొరకదేమోనన్న ఆందోళనతో కూడా కొంత మంది రైతులు ముందుగానే యూరియాను అందుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు. ప్రైవేట్ షాపుల్లో సైతం ప్రభుత్వ అధికారుల సమక్షంలోనే యూరియాను సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 267కే విక్రయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా యూరియా సరఫరాకి సంబంధించిన సమస్యల పరిష్కారం నిమిత్తం కలెక్టరేట్లో 08672252572 నంబర్తో కంట్రోల్ విభాగం ఏర్పాటు చేశామని, వ్యక్తిగతంగా తనకు అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందిస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. యూరియా సరఫరా పకడ్బందీగా జరిగే విధంగా ప్రత్యేకంగా పర్యవేక్ష బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలిదిండి మండలంలోని క్యాంప్‌బెల్ కెనాల్ కు పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయడం లేదని, దీనివల్ల శివారు ప్రాంతాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తగిన చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. దీనిపై నూజివీడు సబ్ కలెక్టర్ స్పందిస్తూ రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖ అధికారులతో పెట్రోలింగ్ టీం ఏర్పాటు చేసి శివారు ప్రాంతాలకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గత సంవత్సరం సంభవించిన వరదలకు కంచికచర్ల మండలంలోని తవ్వ కాలువకు గండ్లు పడి పరిసర ప్రాంతాలలోని పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, దానిని తొలగించేందుకు రూ. 1.20 కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనాలు తయారు చేశారని, అయితే ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కంచికచర్ల ఎంపీపీ ఎం గాంధీ కోరారు.ఇటీవల జడ్పీ చైర్ పర్సన్ పై దాడి జరిగి నెలలు గడిచినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడారు. ఆ వివరాలను సభ్యులకు తెలియజేస్తూ ఈ ఘటనపై ఎఫ్ ఐ ఆర్ నమోదయిందని, అందుకు సంబంధించిన విచారణ పురోగతిలో ఉందని చెబుతూ, దీనిని వేగవంతం చేసి బాధ్యులపై చట్టపర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలంలోని కుంటముక్కల గ్రామంలో గురుకుల పాఠశాల బాలికల వసతి గృహం ప్రహరీ గోడ కూలిపోయి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకురాగా, దీనిపై ఇప్పటికే అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించామని త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కృత్తివెన్ను మండలంలోని సీతనపల్లి, చిన్న పాండ్రాక సీతారామపురం, కొమళ్ళపూడి హరిజనవాడ గ్రామాలలో పాఠశాలలకు భవనాలు లేక చర్చిల్లో తరగతులు నిర్వహిస్తున్నారని, భవనాలు నిర్మించాలని జడ్పిటిసి సభ్యురాలు మైలా రత్నకుమారి కోరారు. దీనిపై ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తామని అధికారులు చెప్పారు. జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీల గౌరవ వేతనాలు చెల్లించక సంవత్సరాలు తరబడి పెండింగ్లో ఉన్నాయని తక్షణమే చెల్లించాలని సభ్యులు కోరారు. ఈ క్రమంలో 2024వ సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుంచి 2025వ సంవత్సరం మే నెల 31వ తేదీ వరకు ఉన్న 18 నెలల బకాయిల మొత్తం రూ. 74,93,655 జిల్లా పరిషత్ నిధుల నుండి చెల్లింపు చేస్తున్నట్లు, అదేవిధంగా ప్రభుత్వం నుండి గ్రాంట్ వచ్చిన తదుపరి జిల్లా పరిషత్ నిధులకు సదరు మొత్తంను సర్దుబాటు చేయనున్నట్లు చేసిన తీర్మానమును సభ ఈ సందర్భంగా ఆమోదించింది. సమావేశంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, ఉమ్మడి కృష్ణా జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం...

## ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. తెలుగు ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ప్రతిసారి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి వారికి తగు సాయం చేశారని గుర్తుచేశారు. తండ్రి బాటలోనే తనయుడు లోకేష్ పయనిస్తూ నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా మన రాష్ట్రానికి రప్పించడంలో లోకేష్ చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. నేపాల్ లోని వివిధ ప్రాంతాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా వారి స్వస్థలాలకు చేర్చేందుకు గత రెండు రోజులుగా లోకేష్ పడుతున్న తపన అభినందనీయమన్నారు. నేపాల్ లో తెలుగువారు చిక్కుకుపోయారన్న సమాచారం అందుకున్న వెంటనే అనంతపురం పర్యటనను సైతం రద్దు చేసుకొన్న లోకేష్ బుధవారం ఉదయాన్నే సచివాలయంలోని రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయ చర్యలను వేగవంతం చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నేపాల్ లో చిక్కుకున్న 215 మంది తెలుగు వారికి తాగునీరు, ఆహారం అందించేలా కృషి చేశారని చెప్పారు. మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో కాంబోడియాలో చిక్కుకున్న మీసాల ఆదిబాబును రక్షించి మన రాష్ట్రానికి రప్పించడంలోనూ లోకేష్ కృషి అభినందనీయమని యార్లగడ్డ ప్రశంసించారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగు వారిని తీసుకురావడంలోనూ, గల్ఫ్ లో చిక్కుకున్న తెలుగువారిని స్వస్థలాలకు రప్పించడంలోనూ చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని అదే రీతిగా లోకేష్ తెలుగు ప్రజల పాలిట ఆపద్బాంధవుడుగా నిలిచారని యార్లగడ్డ ప్రశంసల వర్షం కురిపించారు. 215 మంది నేపాల్ లో చిక్కుకుపోతే ప్రతిపక్ష పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం శోచనీయమన్నారు.

# జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన







**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తి తో ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆనందంగా ఉంటుంది అనే విలువైన భావంతో, ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలనే తపనతో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలో రెండు రోజుల పాటు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభించింది. మొత్తం 1489 మంది వైద్య సేవలు పొందారని జయప్రద ఫౌండేషన్ వారు తెలిపారు. జనరల్, ఆర్థోపెడిక్ చికిత్సలు: 595 మందికి, కంటి వైద్య సేవలు: 894 మందికి, కళ్లజోడు అవసరమైన వారు: 501 మందికి వీరికీ త్వరలో జయప్రద ఫౌండేషన్ ద్వారా కళ్లజోడులు అందజేయబడతాయని తెలిపారు. కంటి శుక్లములు ఉన్నవారు: 235 మందికి, పొరలు ఉన్నవారు: 36 మందికి వీరికీ త్వరలో విజయవాడ శంకర్ నేత్ర చికిత్సాలయంలో ఆపరేషన్లు నిర్వహించబడతాయని వారు తెలిపారు. అంతేకాకుండా రక్త పరీక్షలు, షుగర్ పరీక్షలు అందరికీ చేసి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, గ్రామంలోని ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వివోఏలు, గ్రామంలోని అన్ని వర్గాల నాయకులు సహకరించడం జరిగిందని వారు తెలిపారు. వారందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సందర్భంగా జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం నా శక్తి మేరకు నిరంతరం కృషి చేస్తానని ఎవరూ వైద్య సేవలకు దూరంగా ఉండరాదని ప్రతి ఇంటిలో ఆరోగ్య కాంతులు నిండాలని నా ఆకాంక్ష అని అన్నారు.

# పి.వి.ఫణి కుమార్‌కు బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇవ్వాలి

## చిత్రపు శ్యామ్ సుదర్శన్ రావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడేటటువంటి మచిలీపట్నంనకు చెందిన పి. వి. ఫణి కుమార్ కు బ్రాహ్మణ కార్పొరేషన్ లో రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇవ్వకపోవడం చాలా బాధాకరమని, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వద్దన్న గుడివాడకు చెందిన ఆర్ఎస్ వరప్రసాద్ కు బలవంతంగా కట్టబెట్టడం ఎంతవరకు సబబు అని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు, అయ్యప్ప సేవా సమాజం ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, చిత్రపు శ్యామ్ సుదర్శన్ రావు ప్రశ్నించారు. గురువారం మచిలీపట్నం విచ్చేసిన చిత్రపు శ్యామ్ సుదర్శన్ రావు పలువురు బ్రాహ్మణులను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో పి. వి. ఫణి కుమార్ తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కష్టపడే వ్యక్తి అని, అలాగే బ్రాహ్మణ సమాజం కోసం అందరినీ కలుపుకుంటూ బ్రాహ్మణుల సమస్యలకు అండగా నిలుస్తూ బ్రాహ్మణులను ఐక్యతతో ముందుకు తీసుకువెళ్లే పి. వి.ఫణి కుమార్ కు బ్రాహ్మణ కార్పొరేషన్ లో రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇవ్వకపోవడం పట్ల బ్రాహ్మణులందరూ అసహనం వ్యక్తం చేస్తున్నారు అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పదవి కృష్ణాజిల్లా గుడివాడ నుంచి తనకు వద్దు అన్న ఆర్ఎస్ వరప్రసాద్ కు బలవంతంగా పదవి అంట కట్టడం ఎంతవరకు సబబో తెలుగుదేశం పార్టీ అధిష్టానం గ్రహించాలి అన్నారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే మచిలీపట్నంకు చెందిన పి. వి. ఫణి కుమార్ కు బ్రాహ్మణ కార్పొరేషన్ లో డైరెక్టర్ పదవి ఇచ్చి గుర్తించాలని బ్రాహ్మణులు కోరుకుంటున్నారు అన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ అధిష్టానం మంచి ఆలోచన చేసి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వద్దు అన్న గుడివాడకు చెందిన ఆర్ఎస్ వరప్రసాద్ ను తొలగించి జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర సిఫార్సు చేసిన పి. వి. ఫణి కుమార్ కు బ్రాహ్మణ కార్పొరేషన్‌లో స్టేట్ డైరెక్టర్ పదవి ఇచ్చిన బ్రాహ్మణులందరూ హర్షిస్తారని, తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే బ్రాహ్మణ వ్యక్తులను పార్టీ గుర్తించి సముచిత స్థానాలు కల్పిస్తే ఇంకా బ్రాహ్మణులలో కూడా తెలుగుదేశం పార్టీపై బాగా విశ్వాసం పెరిగి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి బ్రాహ్మణులు విశేష కృషి చేస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ఒకేసారి 15 మందికి గవర్నమెంట్ జాబ్స్

**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలం జరుగు వాణి పాలెం గ్రామం ఆదర్శంగా నిలిచింది. చిన్న పల్లెటూరి నుంచి ఒకేసారి 15 మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు ఎంపికయ్యారు. వారిలో 8 మంది అమ్మాయిలు. 7 మంది అబ్బాయిలు. ఇటీవల విడుదలైన డిఎస్సి. పోలీస్ రిక్రూట్మెంట్లో వీరు అర్హత సాధించారు 11 టీచర్ పోస్టులు, 3 పోలీసు ఉద్యోగాలు, 1 సేల్స్ టాక్స్‌లో నియామకం పొందారు.

## రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు మల్లిఖార్జున విద్యార్థి ఎంపిక




**గన్నవరం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి అండర్-19 ఫెన్సింగ్ పోటీలకు గన్నవరం మల్లిఖార్జున హైస్కూల్ విద్యార్థి మానికొండ సాయి ప్రసాంత్ ఎంపికయ్యాడు. ఈ విషయం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.మాధవి లత తెలిపారు. గురువారం న్యూస్టార్ జిమ్, ఫెడరేషన్ అధ్యక్షుడు విజయవాడ కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో నిర్వహించిన ఎంపికలలో సాయి ప్రసాంత్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 10వ తేదీ ఉదయం 9 గంటలకు కృష్ణా జిల్లా అండర్-19 ఫెన్సింగ్ సబ్ జూనియర్ విభాగంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు సాయి ప్రసాంత్ వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. గంటూరు జిల్లాలో అక్టోబర్ 14 నుండి 17 వరకు జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ ఫెన్సింగ్ పోటీలలోనూ ఆయన పాల్గొనను న్నారని తెలియజేశారు. చదువులోనే కాక క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ, రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు పేరు తెస్తున్న విద్యార్థి సాయి ప్రసాంత్ పై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గర్వం వ్యక్తం చేశారు.

## పలు గ్రామాలలో వరి, చెరకు పైర్లను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం గురువారం తోట్లవల్లూరు మండలంలోని యాకమూరు, గరికపర్రు, భద్రిరాజుపాలెం గ్రామాలలో పర్యటించారు. వయా గ్రామాల్లోని వరి, చెరకు పంటలను పరిశీలించారు. ప్రస్తుతం వరి పంటలో పొటాష్ ధాతు లోపం వలన ముదురు ఆకులు పసుపు బారి ఎండుతున్నాయని కేవికే సమన్వయకర్త డా.డి.సుధారాణి వివరించారు. దీని నివారణకు ఎకరానికి 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువును తప్పకుండా వేసుకోవాలని డా. సుధారాణి రైతులకు తెలిపారు. చెరకు పంటలో తెల్లదోమ ఉధృతి అధికంగా ఉండడం గమనించడం జరిగిందని, నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 50 మిల్లీలీటర్లు లేదా అసిటామిప్రిడ్ 50 గ్రాములు వంతున ఎకరానికి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. చెరుకులో తీగ జాతి కలుపు మొక్కల నివారణకు మెట్సల్ఫ్యూరాన్ మిథైల్, క్లోరిమ్యూరాన్ ఇథైల్ మందును 8 గ్రాములు వంతున ఎకరానికి కలుపుకుని పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవికే సస్యరక్షణ శాస్త్రవేత్త డా.రేవతి, సస్యపోషణ శాస్త్రవేత్త వెంకట లక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు స్పందన, రైతులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999